తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగామ | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

సోమవారం
27 ఏప్రిల్ 2026

పేజీలు - 8



Follow :

# రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం





## ముంగిట్లో తాటి ముంజలు

### ఇష్టంగా కొనుగోలు చేసి తింటున్న ప్రజలు...

చెన్నారావుపేట, ఏప్రిల్ 26 ( జనం సాక్షి): మామిడి, అరటి, ద్రాక్ష, నారింజ... ఇలా ఏ పండ్లు తీసుకున్నా వాటిపై రసాయనాల ప్రభావం ఎంతో కొంత ఉంటుంది. కానీ అసలు రసాయనాల ప్రభావం లేనివి మండువేసవిలో అందరూ ఇష్టపడేవి తాటి ముంజలు... వీటిని ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు.. ప్రకృతి సిద్ధంగా లభించే తాటి ముంజలు ఇప్పుడు గ్రామాల్లోని ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తూ మనసులు కొల్లగొడుతున్నాయి. ఒకప్పుడు కేవలం పల్లెలకే పరిమితమయ్యే తాటి ముంజలు ఇప్పుడు గ్రామాలు, పట్టణ, నగరవాసుల ముంగిట్లోకొచ్చి వాలుతున్నాయి. ఒక మండు వేసవి ఏప్రిల్, మే నెలలో ఇవి విరివిగా దొరకడంతో చిన్నారుల నుంచి పెద్దలు, వృద్ధుల వరకు సైతం వీటిని ఇష్టంగా కొనుగోలు చేసి మరీ తింటున్నారు.

**ఊపందుకున్న ముంజల అమ్మకాలు...**

ఎండలు రోజు రోజుకు పెరుగుతుండడంతో ముంజల అమ్మకాలు గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ఊపందుకున్నాయి. సీజన్ లోనే లభించడం రుచి అమోఘంగా ఉండడంతో ధరను సైతం లెక్క చేయడం లేదు. పట్టణాలు, నగరాలు, గ్రామాలలోని ప్రధాన రహదారులకు ఇరువైపుల గీతా కార్మికులు కుప్పలు కుప్పలుగా పోసి వీటిని విక్రయిస్తున్నారు. రూ. 6 కు ఒకటి చొప్పున అమ్మకాలు చేపడుతున్నారు. ప్రజలు కూడా ఇష్టపడి మరీ కొనుగోలు చేసి తీసుకు వెళుతున్నారు.

**తాటి ముంజల్లో బోలెడు పోషకాలు...**

తాటి ముంజల్లో గ్లూకోజ్ విటమిన్లు అధికంగా లభిస్తాయి. సెల్యూలోజ్ అధికంగా ఉంటుంది. ఇది ఆహారం త్వరగా జీర్ణం అయ్యేందుకు ఎంతగానో తోడ్పడుతుంది. జింకు వంటి ఖనిజ లవణాలు శరీరంలో చేరుతాయి. కాల్షియం, పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం శరీరానికి తగు మోతాదులో అందుతుంది. మలబద్ధకాన్ని తాటి ముంజలు నివారిస్తాయి. ముంజలు తినడంతో ఎండాకాలంలో శరీరం సలువగా ఉంటుంది.




# తెలంగాణ అంటేనే కేసీఆర్.. కేసీఆర్ అంటేనే తెలంగాణ

- క్యాతనపల్లి అభివృద్ధికి మంత్రి సహకరించాలి
- బెదిరింపులు అక్రమ కేసులు మానాలి
- ఆర్కేపి పిఎస్‌లో సంతకానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

వార్త మెయిన్ 3లో

# ఆర్టీసీ విలీనం పట్ల హర్షం

## సీఎం, మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు.

వార్త మెయిన్ 3లో

# తాడిచర్లలో మత్స్యకార మహిళా సంఘము

## సభ్యుల ఎన్ఎఫ్ డిపి ఆన్‌లైన్ నమోదు

### సిఎస్ సి, మీసేవ కేంద్రాలలో



**మల్హర్, ఏప్రిల్ 26(జనంసాక్షి)** మత్స్య వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారందరూ కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ పోర్టల్ ఎన్ ఎఫ్ డి పి లో తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి వై. విజయ్ కుమార్ సూచిం చారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ బి. రమేష్‌తో కలిసి పరిశీలించి మత్స్యకారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభు త్వం పనిచేస్తోందని ఎన్ ఎఫ్ డి పి లో నమోదు చేసుకున్న వారికి మాత్రమే భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే బీమా పథకాలు, రాయితీలు మరియు ఇతర సహాయక పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ లేని పక్షంలో ప్రభుత్వ ప్రయోజనాలు పొందే అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా యువత ఉపాధ్యక్షుడు ముద్రవేని సురేష్, ముదిరాజ్ సంఘం పెద్దలు, కులస్థులు మరియు మత్స్యకార మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మత్స్యకారులు తమ సమీపంలోని సిఎస్సీ, మీ-సేవ కేంద్రాల్లో లేదా ఎన్ ఎఫ్ డి పి రిజిస్ట్రేషన్ సెంటర్లలో వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

## తొర్రూరు ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి



**తొర్రూరు, ఏప్రిల్ 25 (జనం సాక్షి):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యాన్ని విక్రయించాలని తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీకే తండా సర్పంచ్ భానోతు శ్రీను, అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముద్దం వీరారెడ్డి, అమ్మాపురం మాజీ ఎంపీటీసీ దొనుక ఉప్పలయ్య, సీఈఓ శ్రీనివాస్, సెంటర్ ఇంచార్జ్ మహేందర్, రైతులు శ్రీనివాస్, బిక్షపతి, సంతోష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 26 ( జనం సాక్షి):** మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ పరామర్శించారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో అమ్మ యాకమ్మ అనారోగ్యం కారణంగా ఆదివారం మరణించింది. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ దార రంజిత్, ఉప సర్పంచ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మాజీ ఉప సర్పంచ్ ఊరుగొండ లింగ స్వామి, వార్డు సభ్యులు మురహరి శంకర్, మురహరి రవి, అమ్మ చిరంజీవి, ఊరుగొండ కుమార స్వామి, గుండెబోయిన రమేష్, మొగులోజు దామోదర్, నార్లపురం ఎల్లయ్య, ఊరుగొండ సంపత్, బండి దిలీప్, మురహరి రఘు, నార్లాపురం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి కళాకారులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి



**గూడూరు,ఏప్రిల్26(జనంసాక్షి):** వృత్తి కళాకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి,వారిని ఆదుకోవాలనిప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గూడూరు మండల కేంద్రంలో వృత్తి కళాకారుల విస్తృత సమావేశం మన్నెం మల్లేష్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నక్క సైదులు హాజరై మాట్లాడుతూ కళలను వృత్తిగా ఎంచుకొని కళారూపాలను ప్రదర్శిస్తూ, ప్రజల్లో చైతన్యాన్ని నింపుతున్న వృత్తి కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిభ ఉన్న కళాకారులను గుర్తించి,వారికి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ అందజేయాలనీ డిమాండ్ చేశారు. అనాదిగా గ్రామాలలో కలలను ప్రదర్శించడం వల్ల,మానసిక ఉత్సాహానికి ఉల్లాసానికి చేసిన శ్రమను మర్చిపోవడానికి కలలు ఎంతో దోహదపడతాయని వారు అన్నారు. శాస్త్రీయ సాంకేతిక రంగాల్లో పెను మార్పులు రావడం వల్ల కలలను వృత్తిగా ఎంచుకొని జీవిస్తున్న సింధు యక్షగానం, చిరుతల భజన కోలాటం, ఒగ్గుకథలు,బుర్రకథలు, లాంటి కలలు కనుమరుగవుతుండడం వల్ల వృత్తి కళాకారుల జీవన పరిస్థితులు రోజు రోజుకు దిగజారిపోతు,వారు బ్రతకడమే కష్టంగా మారిందని,ప్రభుత్వం తక్షణమే స్పందించి వృత్తి కళాకారుల సమస్యలను పరిష్కరిం చాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సభ్యులు మచ్చ వెంకన్న,కళాకారులు సుమలత,ఝాన్సీ, వెంకన్న, వెంకటమ్మ, లక్ష్మీ,పద్మ,ఎల్లమ్మ, అనసూర్య,తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణన కార్యక్రమంలో వివరాలు నమోదు చేసుకున్న మేయర్

### స్వీయ నమోదు ద్వారా వచ్చే ఎస్ఈ ఐడి నీ ఎన్యూమరేటర్ లకు అందజేయాలన్న మేయర్



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 27(జనంసాక్షి):** ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్ )కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఆదివారం 29 వ డివిజన్‌లోని తన నివాస గృహంలో స్వీయ గణన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా గణాంక అధికారి మేయర్ నివాసానికి వెళ్లి అవసరమైన వివరాలను సేకరించి నమోదు చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వీయ గణన కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని నేటి (ఆదివారం)నుండి మే 10 వరకు కొనసాగుతున్న స్వీయ గణన కార్యక్రమంలో భాగం గా తొలి సారి దేశం లో డిజిటల్ పద్ధతిలో వివరాలు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవడం ద్వారా సంబంధిత కుటుంబానికి ప్రత్యేకం గా ఎస్ఈ ఐడి సృష్టించబడుతుందని,దానిని భద్రపర్చుకుని గణన నమోదు కోసం మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్ లకు అందజేసి సహకరించాలని,దీని ద్వారా గ్రామాల, పట్టణాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవచ్చని అన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ నమోదు కార్యక్రమంలో ఉప కమిషనర్ ప్రసన్న రాణి, మెప్మా టి ఏం సి రమేష్, సి ఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## 32 వసంతాల అపూర్వ వేడుక



**నిర్మల్ ఏప్రిల్26 జనం సాక్షి:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో పదవ తరగతి అభ్యసించి 32 సంవత్సరాలకు ఒకచోట చేరి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.. కొండాపూర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో 120 మంది విద్యార్థులు 14 మంది ఆచార్యులు ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను అనుభవాలను పంచుకున్నారు. మరణించిన తోటి విద్యార్థుల పిల్లలకు చదువుకోవడానికి ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు రావుల సూర్యనారాయణ, ఆచార్యులు రామానుజాచార్యులు, ప్రసాద్ రావు, హరిబాబు,నయన, గోపాలాచార్యులు, సత్యనారాయణ, రాజేందర్, గంగాధర్, రాములు, నారాయణ, బాలయ్య, చంద్రశేఖర్, ముత్యంరెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 26 ( జనం సాక్షి)** శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా ఆదివారం వాసవి క్లబ్ ఎక్సైజ్ కాలనీ, వాసవి క్లబ్ లక్ష్మీ గణపతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిగా వచ్చినటువంటి ప్రజలకు బీపీ షుగర్ ఇతర బొక్కల వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ స్త్రీ వైద్యురాలు డాక్టర్ సంధ్యారాణి హాజరై మాట్లాడారు. స్త్రీలలో వస్తున్నటువంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకొని కావలసిన మందులు వాడాలని కోరారు. ప్రధానంగా స్త్రీలలో బ్రెస్ట్ క్యాన్సర్, ఇతర గైనిక్ సమస్యలు వస్తుంటాయని వాటిని ముందే గుర్తించి తగిన చికిత్స ద్వారా ఆరోగ్యవంతులుగా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుజ్జుల వసంత, మహేందర్, దొడ్డ రమేష్ కుమార్ ,దొడ్డ లావణ్య ,మంచాల విజయ్ కుమార్, ధారా సంతోష్, బచ్చు కృష్ణ కుమార్, తమ్మిశెట్టి మధుకర్, శ్రీరామ్ రవీందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్వీ పోరుబాట

## పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా



**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాట కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్వీ నిర్వహించనున్న పోరుబాటకు సంబంధించిన పోస్టర్‌ను హనుమకొండలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగాపోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద సుమారు రూ. 8 వేల కోట్ల బకాయిలను చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు .రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు కళాశాలలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో వారు ఉన్నత విద్య లేదా ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల సమస్యల దృష్ట్యా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, కాకతీయ యూనివర్సిటీ రజక సంఘం ఇన్‌చార్జ్ కోరపెల్లి రాజేష్, బొమ్మ ఉజ్వల్, నడికూడ మండల అధ్యక్షుడు ధురిశెట్టి రేవంత్, పరకాల రూరల్ అధ్యక్షుడు గొట్టే అజయ్, కంటత్మకూర్ గ్రామ అధ్యక్షుడు గుడికందుల శివ, ఐలోని అభిషేక్, గంద్రకోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

## ముఖ్యఅతిథిగా పసర ఎస్ఐఎస్ కె తాజుద్దీన్



**గోవిందరావుపేట. ఏప్రిల్.( జనం సాక్షి). 26.04.. 26.** మండల కేంద్రంలో ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి. ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. పసర పోలీస్ స్టేషన్ ఎస్. ఐ. ఎస్. కె తాజుద్దీన్ ముఖ్య అతిథిగా. హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత పండగని , రాష్ట్ర పండగగా డిక్లేర్ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు., బస్టాండ్ ప్రాంగణం వద్ద, ఏర్పాటు చేసిన వాసవి మాత అమ్మవారికి, ముఖ్యఅతి థిగా పాల్గొన్న, పసర ఎస్ ఐ, తాజుద్దీన్ , పాల్గొని, అమ్మవారికి అభిషేకం పూజా కార్యక్ర ˇమాలు, ఆర్యవైశ్య సంఘం సోదరీ సోదరీ మణుల, ఆధ్వర్యంలో ఘనంగా చేశారు, అనంతరం, ఈ కార్యక్రమానికి విచ్చేసిన, ఆర్యవైశ్య సంఘం సభ్యులకు, ప్రజలకు, ప్రయాణి కులకు, ఎస్ ఐ తాజుద్దీన్ . చేతుల మీదుగా, మజ్జిగ అరటి పండ్లు బిస్కెట్లు, చల్లటి నీరు అందజేశారు, అనంతరం మండల అధ్యక్షుడు, యాద రమేష్ ఆధ్వర్యంలో, సంఘ సభ్యులు మహిళలు, ఎస్ ఐ తాజుద్దీన్ ని ఘనంగా సత్కరించారు,సభ్యులు, భాను ప్రకాష్ మత్నగిరి, శ్రీధర్ రాజేందర్, రాజు, సాయిరాం, సురేష్, చంద్రశేఖర్ రామకృష్ణ నవీన్ సురేష్, చంటి, మహిళలు, పాల్గొన్నారు.

# వాసవి మాత జన్మదినం ఎంతో పవిత్రమైనది

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** వాసవి మాత జన్మదినం ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మలు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వాసవి మాతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు పాల్గొని వాసవి మాతకు పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి నాడు అత్యంత వైభవంగా జరుపుకునే శ్రీ వాసవి మాత జన్మదినం ఎంతో పవిత్రమైనదని, పార్వతీ దేవి అవతారమైన వాసవి మాత అహింసా మార్గాన్ని అనుసరించి సమాజానికి శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలిచిన గొప్ప దైవం అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాతా జయంతిని అధికారికంగా జరపాలని ప్రకటించడం చాలా సంతోషమని స్పష్టం చేశారు. ఇది సమాజానికి గౌరవప్రదమైన విషయం మాత్రమే కాకుండా, సమాజంలో అహింసా, ధర్మం, సామాజిక సమానత్వం వంటి విలువలను ప్రోత్సహించేలా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. జిల్లాలో వాసవి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, కౌన్సిలర్లు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**బెల్లంపల్లి ఏప్రిల్ 26 (జనం సాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆదివారం రోజు న బెల్లంపల్లి అంబేద్కర్ చౌర స్తాలో పాలాభిషేకం చేశారు ఆర్యవైశ్య కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి రోజును ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి రోజుని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు బెల్లంపల్లి పట్టణ ఆర్యవైశ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడి పున్నం చంద్రు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్, ముఖ్య అతిథిగా బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ స్వాతి రమేష్, కౌన్సిలర్లు నీలి కృష్ణ, బండ ప్రవీణ్, శంకర్ సింగ్, బెల్లంపల్లి పట్టణ ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**పాలకుర్తి, ఏప్రిల్ 26(జనంసాక్షి)** ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని. ప్రకటించడంతో ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి. కార్పోరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాతల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆర్యవైశ్యులను గుర్తించి వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతిని రేవంత్ రెడ్డి అధికారికంగా నిర్వహిస్తుండడం. ప్రకటించడం మంచి పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాపాక సత్యనారాయణ, చీదర జగదీష్, చారగొండ్ల ప్రసాద్, రాపాక రఘు, చారగొండ్ల సదానందం, బోనగిరి కృష్ణమూర్తి, తమ్మి కృష్ణమూర్తి, చార గోండ్ల శివ. మారం శ్రీనివాస్. తమ్మి రాంబాబు. తమ్మి కృష్ణమూర్తి. దామోదర్. తది తరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

## కాటారం సబ్ డివిజన్ పరిధిలో పోలీసుల చర్యలు




**కాటారం ఏప్రిల్ 26 (జనం సాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు రహదారి భద్రత పెంపొందించేందుకు కాటారం సబ్ డివిజన్ పరిధిలో ప్రమాద ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కాటారం సబ్ డివిజన్ డీఎస్పీ సూర్యనారాయణ పర్యవేక్షణలో ఈ చర్యలు చేపట్టారు. కమలాపూర్ క్రాస్ నుండి కాళేశ్వరం వరకు ఉన్న రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ బోర్డుల ద్వారా వాహనదారులకు ముందస్తు సమాచారం అందించి ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం నివారించాలని, జాగ్రత్తగా వాహనాలు నడపాలని పోలీసులు సూచించారు.

# ఉపాధి హామీ కూలీలకు వింత కష్టాలు హాజరు కోసం చెట్టెక్కాల్సిందే



**తాండూర్, ఏప్రిల్ 26( జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ పం చాయతీ పరిధి లోని మల్లన్న గుట్ట వద్ద ఉపాధి హామీ కూలీలకు వింత కష్టాలు వచ్చి పడ్డాయి. ముఖ గుర్తింపు (ఫేషియల్ అటెం డెన్స్) కోసం సిగ్నల్ అందక కూలీలు చెట్లు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. నెట్వర్క్ సమస్యతో హాజరు నమోదు కావడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో కూలీల పొట్ట కొట్టకుండా, ఉన్నతాధికారులు నెట్వర్క్ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# విద్యాధిదేవత ఆశీస్సులతో పాలనకు శ్రీకారం

## కుటుంబంతో బాసర అమ్మవారిని దర్శించుకున్న నిర్మల్ నూతన కలెక్టర్ భవేశ్ మిశ్రా

**బాసర, ఏప్రిల్ 26 (జనం సాక్షి):** నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భవేశ్ మిశ్రా ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి బాసర క్షేత్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా బాసరకు విచ్చేసిన ఆయనకు ఆలయ కార్యనిర్వహణాధికారి, అర్చక బృందం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ దంపతులు తమ కుమారుడితో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అర్చకులు తీర్థ ప్రసాదాలు, అమ్మవారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, “తెలంగాణలోనే అత్యంత పవిత్రమైన బాసర సరస్వతి అమ్మవారి ఆశీస్సులతో నా పాలనా బాధ్యతలు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. విద్యకు, జ్ఞానానికి ప్రతీక అయిన అమ్మవారి దీవెనలతో నిర్మల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తాను”లి అని అన్నారు. జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలందరి సహకారంతో జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరి నది తీరంలో ఉన్న పుష్కర ఘాట్ సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, ఆర్డీవో, తహసీల్దార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి



**మంగపేట ఏప్రిల్ 26( జనం సాక్షి)**లోకకళ్యాణం కోసం, ధర్మ సంస్థాపన కోసం అవతరించిన అభినవ కాలజ్ఞాని, జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. మండలంలోని బోర్ నర్సాపూర్ గ్రామంలో ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కి ప్రత్యేక పూజలు, దంపతులచే హోమ పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం కొరకు బోర్ నర్సాపూర్ రామాలయం సమీపంలో గల స్థలాన్ని అదే గ్రామానికి చెందిన కర్రీ వెంకాయమ్మ రెండు గుంటల స్థలాన్ని ఆలయ నిర్మాణానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో కర్రీ వెంకాయమ్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# వాసవీ కన్యకా పరమేశ్వరి మతాను యువత ఆదర్శంగా తీసుకోవాలి

## మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ జనగామ కర్ణాకర్ రావు



**కాటారం ఏప్రిల్ 26 (జనం సాక్షి ):** సందర్భంగా జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని పెనుగొండ అనే ఊర్లో కుసుమశ్రేష్ఠి అనే మంచి వ్యాపారి అతని భార్య కుసుమాంబ ఉండేవారు వారికి చాలా సంవత్సరాల తర్వాత ఒక కుమార్తె పుట్టింది ఆమెనే వాసవి వాసవి చిన్నప్పటి నుంచే చాలా తెలివైనది మంచి గుణాలు కలిగినది అందరికీ సహాయం చేస్తూ ధర్మంపాటిస్తూ పెరిగింది. ఆమెకు అహింస అంటే చాలా ఇష్టం ఎవరికి హాని జరగకూడదని అనుకునేది ఒక రోజు ఒక రాజు ఆమె చూసి పెళ్లిచేసుకోవాలని కోరుకున్నాడు .కానీ వాసవికి ఆ వివాహం ఇష్టం లేదు రాజు బలవంతంగా పెళ్లిచేసుకోవాలని పట్టుబట్టాడు . దీంతో యుద్ధం జరుగుతుందని పరిస్థితి ఏర్పడింది అప్పుడు వాసవి చాలా గొప్ప నిర్ణయం తీసుకుంది . మన వల్ల ఎవరికీ హాని జరగకూడదు అని అనుకుని యుద్ధం ఆపేందుకు తనతో పాటు అనేక మంది అగ్నిలో ప్రవేశించింది. ఆమె త్యాగం చూసి అందరూ ఆశ్చర్యపోయారుఆ తర్వాత ఆమెను దేవతగా పూజించడం ప్రారంభించారు. అని ఈ సందర్భంగా మాట్లాడారు . కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పంతకాని సమ్మయ్య,బిసుల నర్సయ్య పవిత్రం శ్రీనివాస్, మద్ది నవీన్, అనంతల శ్రీనివాస్, దారం నాగేష్, కలికోట శ్రీనివాస్, ఏం ల్ న్ మూర్తి, కమటుల రవీందర్, దారం నందకిషోర్, ముక్క శ్రీనివాస్, దారం వెంకటేశ్వర్లు, భీమారపు రాజబాబు, అల్లరి శ్రీనివాస్, బుర్రరాజు, దుర్గం తిరుపతి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్,ఆత్మకూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జనాభా లెక్కల స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియపై ప్రెస్ మీట్ నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వీయ గణన ప్రక్రియ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన జరుగుతుందని ప్రతి ఒక్కరు తమ వివరాలను ఆన్ లైన్ లో సులభంగా నమోదు చేసుకోవాలని సూచించారు.మన బాధ్యత, మన సమాచారమని స్వయంగా నమోదు చేసి సమయాన్ని ఆదా చేసుకోవాలని కోరారు. దేశంలోనే అతిపెద్ద ప్రజా భాగస్వామ్య కార్యక్రమం జనాభా గణన 2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జిల్లాలో స్వీయ గణన కార్యక్రమం కొనసాగుతుందని ఇందులో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని వారి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పాత్రికేయులు ఈ స్వీయ గణనపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఇండ్ల జాబితా గణన, జనాభా గణన మొదటి దశ మే 11, 2026 నుండి జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, ప్రతి ఇంటి సమాచారం నమోదు చేయబడుతుందని, ఇంటి పరిస్థితి సౌకర్యాలు ప్రాథమిక సమాచారం సేకరించబడుతుందన్నారు. స్వీయ గణన ఆన్లైన్ పోర్టల్ se.census.gov.in వెబ్సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే స్వీయ గణనలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సిబ్బంది వారి కుటుంబ సభ్యులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. జనగణన వల్ల ప్రతి ఒక్కరి భవిష్యత్తు కార్యచరణ విధానాలకు ఖచ్చితమైన ఆధారం, వనరుల పంపిణీ, ప్రణాళికలు, మెరుగైన సౌకర్యాలు ప్రాంతాల అభివృద్ధితో పాటు పథకాల అమలు జనాభా గణాంకాలు ద్వారా పకడ్బందీగా అమలు జరుగుతుందన్నారు. మీ సమాచారం పూర్తిగా సురక్షితంగా, జనాభా లెక్కల చట్టం 1948 ప్రకారం సమాచారం గోప్యంగా ఉంచబడుతుందన్నారు.సర్వే సిబ్బందికి ఖచ్చితమైన సంపూర్ణమైన వివరాలు ఇవ్వాలని, సమగ్ర సమాచారం భవిష్యత్తులో బాగా ఉపయోగ పడుతుందని జనాభా గణనలో గర్వంగా పాల్గొనాలని, దేశ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. జిల్లాలో జనాభా గణన కార్యక్రమం డిజిటల్ నమోదు కోసం 756 మంది ఎన్యూమరేటర్లును, 886 మంది సూపర్ వైజర్లును ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ జవహర్, డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా వాసవి మాత జయంతి



**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 26 (జనం సాక్షి) :**ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటానికి అదనపు కలెక్టర్ ఎన్ రవి, ఆర్యవైశ్య ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలోహనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఆర్య వైశ్యులు సమాజంలో ఎన్నో రకాలైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు ఎంతో మహత్తర మైనటువంటి సేవా కార్యక్రమాలతో పేద కుటుంబాలకు సహాయం చేస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు మున్ముందు కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఆర్యవైశ్యులందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, జిల్లా యువజన క్రీడ అధికారి కొత్త ప్రశాంత్, ఆవోపా జిల్లా అధ్యక్షులు దొంతుల ఈశ్వరయ్య, కార్యదర్శి భాస్కర్ రావు, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తోట సురేష్, కార్యదర్శి దొడ్డ మోహన్ రావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రకాష్, కోశాధికారి వీరయ్య, గంప రజిత, పోకల దేవి, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, మహాసభ ప్రెసిడెంట్ అంచూరి విజయ్ కుమార్, ఏసీపీఎస్ ప్రెసిడెంట్ నాగమల్ల మధుకర్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు చకిలం రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా వాసవి మాత జయంతి



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (జనంసాక్షి);**ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం ఉదయం జిల్లా పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆర్యవైశ్య ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. సమాజ అభివృద్ధిలో ఆర్యవైశ్యుల సేవలు విశేషమని కొనియాడారు. వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆర్యవైశ్య సంఘాల నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై.వి. గణేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దుబ్బా శ్రీనివాస్, సొల్లేటి కళావతి ఆర్గనైజర్ గోరంట్ల సంపూర్ణ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ పివోగా బాధ్యతలు స్వీకరించిన

## లెనిన్ వత్సల్ టోప్పో



**ఏటూరు నాగారం ఏప్రిల్ 26 (జనం సాక్షి).**ఏటూరునాగారం ఐటీడీఏ పివో గా లెనిన్ వత్సల్ టోప్పో, బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ప్రాజెక్ట్ ఆఫీసర్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఐటీడీఏ యూనిట్ అధికారులతో సంభాషించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. నాగరావు, స్టాటిస్టికల్ ఆఫీసర్/అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం. రాజ్‌కుమార్, ఆఫీస్ మేనేజర్ వి. శ్రీనివాస్, అకౌంట్స్ మేనేజర్ కె. నర్సింగ్, పిసా కోఆర్డినేటర్ కె. ప్రభాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం

**రేగొండ,ఏప్రిల్ 25( జనం సాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 333వ ఆరాధన మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆలయంలో వేద పండితుల చేత ప్రత్యేక పూజలు, హోమాలు, యజ్ఞాలు నిర్వహించి భక్తులకుమహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ప్రతి సంవత్సరం ఈ మహోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి ఆలయ అభివృద్ధికి చొరవ చూపాలని కోరగా, ఆలయ నిర్మాణానికి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు, అర్చకులు శృంగారపు వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య తెలిపారు.ఈకార్యక్రమంలో శృంగారపు బిక్షపతి, రాజేష్, వడ్లూరి సమ్మయ్య, కాజుబోజు సూర్యప్రకాష్, అంజి, సంతోష్,భారత్, రవీందర్, పవన్,తదితరులు పాల్గొన్నారు.



# ములుగు కలెక్టరేట్‌లో ఘనంగా శ్రీ వాసవీ మాత జయంతి వేడుకలు



ములుగు కలెక్టరేట్‌లో..

**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 26(జనంసాక్షి) :** ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవీ మాత చిత్రపటానికి జిల్లా అధికారులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాసవీ మాత వైశిష్ట్యం, ఆమె త్యాగనిరతిని కొనియాడారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీ వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. శాంతి, అహింస, ఆత్మగౌరవం కోసం ఆత్మార్పణం చేసిన వాసవీ మాత చరిత్ర, కులమతాలకు అతీతంగా సమాజ హితం కోసం పాటుపడిన ఆమె ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, ఆర్యవైశ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




మహదేవపూర్‌లో..

**మహదేవపూర్, ఏప్రిల్ 26 (జనంసాక్షి).** తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బి జగన్మోహన్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సౌభాగ్యవతి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



మల్హర్‌లో..

**మల్హార్, ఏప్రిల్ 26(జనంసాక్షి) :** మండల కేంద్రమైన తాడిచర్లలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతి వేడుకలను స్థానిక హనుమాన్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. వాసవి మాత చిత్రపటాన్ని అందంగా అలంకరించి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో జయంతి సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముందు వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైశ్య సంఘం మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబుకు , రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ సుజాత కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం సభ్యులు వొళ్ళాల వరప్రసాద్, కుక్కడపు అశోక్, రేపాల హరీష్ కుమార్, వొళ్ళాల రమేష్, కొడిమ్యాల భాస్కర్, కుక్కుడుపు సత్యనారాయణ, రేపాల ధనుంజయ్, వొళ్ళాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పెంచికల్‌పేటలో..

**పెంచికల్ పేట్ ఏప్రిల్ 26(,జనంసాక్షి ) :** ఆర్యవైశ్య ఆరాధ్యదైవం, శ్రీ వాసవిమాత, జయంతిని, రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించి నందుకు, ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో ఆదివారం రోజున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర అరవైశ్య కోర్పొరేషన్ చెర్మన్ శ్రీ, కల్వ సుజాత గుప్తా చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు, ఘణపురం. సంతోష్, ఆర్యవైశ్య సంఘం, సభ్యులు, మహిళకు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రధాన రహదారిపై విద్యుత్ శాఖ చర్యలు

**చిట్యాల, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** మండలం కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న పాత 11 కేవీ విద్యుత్ లైన్ పోల్స్ వాహనాలకు తగులుతున్న సమస్యను దృష్టిలో పెట్టుకుని అధికారులు వాటిని తొలగించి కొత్తగా లైన్ మరమ్మత్తులు చేపట్టారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న పాత 11 కేవీ విద్యుత్ లైన్ పోల్స్ వాహనాలకు తగులుతూ ప్రమాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి. ప్రమాదాలను నివారించేందుకు పాత పోల్స్‌ను తొలగించి, సురక్షిత దూరంలో కొత్త పోల్స్ ఏర్పాటు చేస్తూ 11 కేవీ లైన్ మారమ్మత్తులు చేపట్టారు. ఈ పనులతో రహదారి వెంట ప్రయాణించే వాహనదారులకు ఉపశమనం లభించనుంది. స్థానికులు ఈ చర్యను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవాలి

**తహసీల్దార్ నిమ్మతోట నాగ భవాని**



**గూడూరు,ఏప్రిల్26(జనంసాక్షి):** జనగణన సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఈ నెల 26నుండి మే10 వరకు ఆన్లైన్లో ప్రజలే తమ వివరాలను నమోదు చేసుకునే విధానం ప్రారంభమైందని దీనిని గూడూరు మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నాగ భవాని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనగణన నమోదు డిజిటల్ ప్రక్రియ ఈ వైబ్ సైట్ se.census.gov.in ద్వారా ఈ నెల 26నుండి మే 10వరకు నమోదు చేసుకోవచ్చని, సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఎవరిదీ వారు చేసుకొనుట వలన తప్పులు జరిగే అవకాశం ఉండదని, పోర్టల్లో అడిగిన విధంగా అన్నింటిని పూర్తి చేయాలనీ, పూర్తి చేశాక 11అంకెల ఎస్ఈ ఐడి వస్తుందని, ఎన్యూమరేటర్(గణన అధికారి)మీ ఇంటికి వచ్చినప్పుడు మీరు నమోదు చేసిన ఎస్ఈ ఐడిని వారికీ చూపిస్తే సరిపోతుందని తెలిపారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానాన్ని మండలంలోని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.



## ఆడపడుచు పెళ్లికి పుస్తె మట్టెలు అందజేత

**బచ్చన్నపేట ఏప్రిల్ 26 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పారిశుద్ధ కార్మికురాలు మర్రి భారతి కనిష్ట పుత్రిక స్రవంతి వివాహం సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు. రైతుబంధు బచ్చన్నపేట మండల మాజీ అధ్యక్షులు చల్లా శ్రీనివాసరెడ్డి 35 వేల రూపాయలు విలువగల పుస్తె మట్టె లను అందించారు. తమ కూతురి వివాహానికి పుస్తె మట్టే లు అందించిన చల్ల శ్రీనివాసరెడ్డికి స్రవంతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు, ఉపసర్పంచ్ తాడేం నరేందర్, మాజీ అధ్యక్షులు రాజుపేట గోపాల్. మాజీ ఉపసర్పంచ్ కనకయ్య. కారోబార్ శేఖర్ పాల్గొన్నారు

# కాకతీయ కలల జాతరను జయప్రదం చేయండి

**కరపత్రాల ఆవిష్కరించిన జూపాక శివ**



**నర్సంపేట, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** మే 8,9,10 వ తేదీలో వరంగల్లో జరగబోయే కాకతీయ కలల జాతరను జయప్రదం చేయాలని, ఈరోజు నర్సంపేట పట్టణంలో తాళ్ల సునీల్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓరుగల్లు కళాశికరాల జిల్లా అధ్యక్షులు జూపాక శివ పాల్గొని మాట్లాడుతూ..కాకతీయుల నాటి కళావైభవాన్ని మరోమారు ప్రపంచానికి చాటి చెప్పాలనే ఉద్దేశంతో జానపద కలలకు పుట్టినిల్లు అయిన పోరుగల్లు ఓరుగల్లు జానపదాన్ని ఈ తరానికి పరిచయం చేసే కార్యక్రమంలో భాగంగా ఈ మహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని కళాబలగమంతా విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది. సాంస్కృతిక ఉత్సవాళ్ళో ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులూ అందరు పాల్గొనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

డాన్స్ అకాడమీలకు, గుస్సాడి, జానపద నృత్య బృందాలకు, ఒగ్గు డోలు బృందాలకు, జానపద సినీ గాయకులకు ఈ సమాచారాన్ని చేర వేయాలని పిలుపునిచ్చారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా జానపద సాంగ్స్ జానపద డాన్సులు ఒగ్గు కథ వంటి కళారూపాలకు ప్రైజ్ మనీ సైతం ఇచ్చుకుంటూ కళలను ప్రోత్సహించే విధంగా నేటి తరానికి కలలను పరిచయం చేసే విధంగా ఈ యొక్క కార్యక్రమాన్ని గొప్పగా చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క కళాకారులు ఈ కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఇన్చార్జిలు రామంచ సుమన్, తాళ్ల సునీల్, నెల్లుట్ల సుమన్, మరియు నర్సంపేట సీనియర్ కళాకారులు తాళ్లపెల్లి చంద్రమౌళి గారు,శాతరాశి సురేష్ కళాకారులు పడిదం రాజేందర్,హన్మకొండ బిక్షపతి,డప్పు నరేష్,కందకట్ల రామకృష్ణ, ఉప్పరపల్లి రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిచిన తర్వాత కూడా కొనసాగిస్తున్న సహాయ కార్యక్రమాలు

**జమాల్ పురం సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్**



**పర్వతగిరి,ఏప్రిల్ 26,(జనంసాక్షి) :** సాధారణంగా రాజకీయ నాయకులు గ్రామాల్లో గెలిచి పదవిలోకి వచ్చేంతవరకు మాత్రమే,ప్రజలకు అందించే సహాయ కార్యక్రమాలతో గ్రౌండ్ వర్క్ చేసి,ఆ తర్వాత పదవిలోకి రాగానే వ్యక్తిగత సహాయాలను మర్చిపోతుంటారు.

జమాల్ పురం సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ తన సహాయ కార్యక్రమాలను గత పదిహేను సంవత్సరాలనుండి, ఉపసర్పంచ్ గా ఉన్నప్పుడు, తర్వాత ఏ పదవి లేనప్పుడు, ప్రస్తుతం సర్పంచ్ గా గ్రామ ప్రథమ పౌరుడుగా ఎన్నో బాధ్యతల మధ్య కూడా,తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

ఈ మధ్య గోపరాజు పుల్లమ్మ చనిపోగా,వారి కొడుకు సాయిబాబు కు,ఆర్థిక వితరణ అందించడం ద్వారా, తన సహాయ కార్యక్రమాలకు ముగింపు ఉండదని ప్రకటించారు.

# లియాఫీ వరంగల్ డివిజన్ మీడియా అండ్ పబ్లిసిటీ చైర్మన్ గా ఆవునూరి కుమారస్వామి



**వరంగల్, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(లియాఫీ) 1964 వరంగల్ డివిజన్ కార్యవర్గ సమావేశం డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్ అధ్యక్షతన శనివారం నగరంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ కమిటీలో పలు కీలక పదవులకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ మీడియా అండ్ పబ్లిసిటీ చైర్మన్‌గా నగరంలోని ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేటకు చెందిన ఆవునూరి కుమార స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ కార్యక్రమాలు, ఏజెంట్ల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలను ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తారని ఈ సందర్భంగా నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్త బాధ్యతలు స్వీకరించిన ఆవునూరి కుమారస్వామి మాట్లాడుతూ యూనియన్ బలోపేతం, ఏజెంట్ల హక్కుల సాధన, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్, రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజా శ్రీనివాస్ ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.